మృతుని కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ ఫిషర్‌మెన్ విభాగానికి చెందిన సవరల సత్యనారాయణ కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కును ఎంఎల్‌సి కొణిదెల నాగేంద్రబాబు చేతుల మీదుగా అందించారు. డిసిఎం పవన్‌కళ్యాణ్ తరుపున మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం జనసేన పార్టీ నాయకులు, సభ్యత్వ వాలంటీర్ యడ్ల మహేష్ పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎంఎల్‌సి నాగబాబు

సా..గుతున్న రీసర్వే

నెలాఖరుకు రెండో దశ పూర్తికి కసరత్తు

సర్వే, రెవెన్యూ శాఖల మల్లగుల్లాలు

సిబ్బంది, రోవర్ల కొరతతో ఇబ్బందులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో భూముల రీసర్వే ప్రహసనంలా సాగుతోంది. ఈ నెలాఖరు నాటికి రెండో విడత సర్వే పూర్తి చేయడానికి సర్వే, రెవెన్యూ శాఖల అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఓ వైపు సిబ్బంది కొరత, మరోవైపు రోవర్ల కొరతతో పాటు, పంటల కోతలు, వాతావరణ అననుకూల పరిస్థితులతో సర్వే ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా భూముల రీ సర్వే చేయాలంటే మరో నాలుగు లేక ఐదు దశలు చేపట్టాల్సి ఉండటంతో దీనిపై అధికారులు కుస్తీలు పడుతున్నారు. ఈ ఏడాది జనవరి 20న తొలి విడత పైలెట్ ప్రాజెక్టు మొదలుకుని.. ఇప్పుడు రెండో దశ రీ సర్వే జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూహక్కుల సర్వేలో అవకతవకల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భూముల సరిహద్దుల వివాదాల లెక్క తేల్చేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. దాదాపుగా 11 నెలలుగా సర్వే ప్రక్రియ సాగుతోంది. ఇటీవల మూడు నెలలు భారీ వర్షాలు, మొంథా తుపాను ప్రభావం మూడో దశ సర్వేకు శరాఘాతంగా మారాయి. మరోవైపు పిజిఆర్‌ఎస్, ఇతర పోర్టల్ రీ సర్వే ఆన్‌లైన్ అంశాల పైనే ప్రజలు భారీగా వినతులు ఇవ్వడంతో రీ సర్వేకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

జిల్లాలో ఇటీవల స్వమిత్వ సర్వే కింద గ్రామకంఠాలు, ఇళ్ల పట్టాల వ్యవహారాలపై సర్వేలను ల్యాండ్ అండ్ సర్వే అధికారులు చేస్తుండడంతో రెండో దశలో ఆటుపోట్లు ఎక్కువగా ఎదురవుతున్నాయి. భూముల సర్వేను మొదటి విడతలో 45 గ్రామాల్లో 64,436ఎకరాల్లో చేశారు. అనంతరం రెండోదశ కింద 54 గ్రామాల్లో 83,903 ఎకరాల్లో అధికారులు రీసర్వేను పూర్తి చేశారు. మూడో విడత కింద 91 గ్రామాల్లో 1.80 లక్షల ఎకరాల్లో చేపట్టారు. తాజాగా రీ సర్వే 79 గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. తొలి విడతలో 16 గ్రామాల్లో 35.02 ఎకరాల్లో, రెండో దశ 15గ్రామాల్లో 36,267 గ్రామాల్లో చేపట్టనున్నారు. రెండు విడతల్లోను భూములు కొలిచే రోవర్ల సంఖ్య తక్కువగా ఉండడంతో పనులు నెమ్మదించాయి.

జిల్లాలో ప్రస్తుతం 103 రోవర్లు అందుబాటులో ఉండగా వాటిలో వినియోగంలో ఉన్నవి 54 మాత్రమే. మరోవైపు జిల్లా వ్యాప్తంగా 300 మంది సర్వేయర్లకు గానూ 260 మంది మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ప్రస్తుతం రెండో దశ సర్వే తాలూకా వివరాలను రెవెన్యూశాఖ వెబ్ ల్యాండ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనున్నారు.

నెలాఖరు నాటికి రెండో దశ పూర్తి

నెలాఖరు నాటికి ఫేజ్-2 పూర్తి చేస్తాం. జిల్లాలో మూడు విడతలుగా చేపట్టిన సర్వే పారదర్శకంగా జరుగుతుంది. మూడో దశ ప్రస్తుతం ప్రారంభించాం. 2027 డిసెంబరు నాటికి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని 269 గ్రామాల్లో రీ సర్వే చేయాలని ప్రణాళికను రూపొందించాం. అదే విధంగా జిల్లాలో సర్వే అవసరాలకు తగ్గట్టుగా రోవర్లు కావాలని కోరాం.

- లక్ష్మీనారాయణ, జిల్లా అధికారి, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్సు

పోరాట దీక్షలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాట దీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమస్యలపై సమగ్ర శిక్ష ఉద్యోగులు పోరాట దీక్షలకు దిగారు. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు సోమవారం రాజమహేంద్రవరం రూరల్ కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు పోరాట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకటేష్ మాట్లాడారు. 2023లో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం చర్చలకు పిలిచిందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల విషయమై కమిటీ వేసి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాని తరువాత ఈ హామీలను నాటి ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. అప్పటి ప్రతిపక్షంగా ఉన్న నేటి కూటమి ప్రభుత్వ నాయకులు తమకు మద్దతు ఇచ్చారన్నారు. కూటమి అధికారంలోకొస్తే సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి ఏడాదిన్నర దాటినా నేటికీ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జెఎసి నాయకుడు రఘునాథ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. జెఎసి ఉపాధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. గౌరవాధ్యక్షుడు వంశీకృష్ణరాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు పెంచాలన్నారు. కార్యదర్శి మిరప రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిటిఐ, సిఆర్‌ఎంటి, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, ఎకౌంటెంట్లు, మెసెంజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఉంటాం

మంత్రులు నాదెండ్ల మనోహర్, దుర్గేష్

ప్రజాశక్తి - చాగల్లు, కొవ్వూరు

అన్నదాతలకు అండగా ఉంటామని మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం చాగల్లు, దొమ్మేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కౌలు రైతులు రామనాథం మురళి కంకటాల బుద్ధుడు తోలేటి గన్నయ్య దొంగ శ్రీను మంత్రి మనోహర్‌కు వినతిపత్రం అందించారు. రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లులు పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘాస్వరూప్, ఆర్‌డిఒ రాణి సుస్మిత, డిఎస్‌ఒ వి.పార్వతి, డిఎం బి.గణేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు వ్యవసాయ శాఖ ఎడి చింతల శ్రీనివాస్, ఎఒ కె.గోపాలకృష్ణ, తహశీల్దార్ ఎం.మెరికమ్మ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రులు నాదెండ్ల మనోహర్ , కందుల దుర్గేష్

పిజిఆర్‌ఎస్‌కు 200 పైగా అర్జీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 200 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు వీటిని స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ప్రతి శాఖాధికారి వ్యక్తిగత బాధ్యత వహించాలన్నారు. ప్రతి అర్జీపై స్పష్టమైన విచారణ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా రెవెన్యూ, అభివృద్ధి, హౌసింగ్, సంక్షేమ శాఖలకు చెందిన అధికారులతో ఆమె సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ సర్వే పురోగతి, భూ రికార్డుల శుద్ధి, రెవెన్యూ వివాదాల పరిష్కారం, ప్రజలకు పారదర్శక సేవల అందుబాటుపై సమీక్ష చేశారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత శాఖలు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. పిఎంఎవై గృహాల మంజూరుకు జరుగుతున్న సర్వేను నవంబర్ 30లోపు పూర్తి చేయాలన్నారు. స్థలం ఉన్నా ఇల్లు లేని అర్హుల వివరాలను నిర్ణీత యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, ఎస్‌డిసి పి.భాగ్యలక్ష్మి, డిఎస్‌పి విద్య, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఎల్‌డిఒ పి.వీణాదేవి పాల్గొన్నారు.

సత్తిపండును సత్కరిస్తున్న గిరజాల బాబు

కాటన్ విగ్రహ దాత సత్తిపండుకు సత్కారం

ప్రజాశక్తి-కడియం

ఎద్దుల బండి నడుపుకుంటూ జీవించే నిరుపేద వ్యక్తైనా లక్షలాది రూపాయల వ్యయంతో కాటన్ దొర విగ్రహాన్ని నెలకొల్పి తల్లిదండ్రుల సంకల్పాన్ని నెరవేర్చిన దొడ్డా సత్తిపండుని, కడియం బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు సోమవారం ఘనంగా సత్కరించారు. ఆలమూరు మండలం సంధిపూడికి చెందిన నిరుపేద కూలి వెంకయ్యకు పూర్వం నుంచి కాటన్ విగ్రహాన్ని నెలకొల్పాలనే కోరిక ఉంది. అది తీరకుండానే ఆయన మరణించారు. ఆయన కుమారుడు సత్తిపండు ఆ కలను నెరవేర్చాడు. ఎడ్ల బండి తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయన, డబ్బులు కూడ పెట్టుకుని దాదాపు రూ.5 లక్షల వ్యయంతో కాటన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తమ తల్లిదండ్రులు వెంకయ్య, భూలోకమ్మ జ్ఞాపకార్థం నిర్మించినట్టు ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న గిరజాల బాబు తమ బాధ్యతా సేవా సంస్థ సభ్యుల నేతత్వంలో సోమవారం సంధిపూడి వెళ్లి సత్తిపండును అభినందించారు. శాలువా, పూలమాలలతో సత్కరించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయన్నారు. దేశంలో ఉన్న కార్మిక రంగానికి ఉరితాడు బిగించినట్టు కార్మికులను వారి భవితవ్యం కార్పొరేట్లు, యాజమాన్యం చేతుల్లోకి వెళ్లిపోతుందన్నారు. సిఐటియు నాయకులు పవన్ మాట్లాడుతూ కార్మిక రంగానికి సంబంధించిన 29 చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రంలోని మోడీ సర్కారు దొడ్డిదారిన తీసుకొచ్చిందన్నారు. వీటివల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత, బీమా చట్టం, పిఎఫ్ చట్టం, లీవ్ రూల్స్ తదితర చట్టాలన్నీ తుడుచుకొని పోయాయన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ఎపిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర సెక్రటరీ సత్తిరాజు మాట్లాడుతూ, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్-1976 వల్ల దేశంలో సేల్స్ రంగంలో ఉన్న కార్మికులకు ఎంతో రక్షణ ఉండేదన్నారు. కాని కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వల్ల ఉన్న ఉద్యోగాలకే ఎసరు పెట్టారన్నారు. మినిమం వేజ్, గ్రాడ్యుటీ, యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం, కార్మికులకు న్యాయ సంబంధిత ఐడి యాక్ట్, తదితర ముఖ్యమైన పటిష్టమైన చట్టాలు కనుమరుగవుతాయన్నారు. ఎస్ఎస్.మూర్తి, సబ్ యూనిట్ సెక్రటరీ రణదీప్‌సింగ్ మాట్లాడుతూ భవిష్యత్తుతో కార్మికులందరూ ఐక్యంగా నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాంకుమార్, వర్మ, వీరబాబు, బాబ్జి, కెఎంబి.శాస్త్రి, ఖాదర్, సత్యనారాయణ, బషీర్, ఫల్గుణ్, ధనేశ్వరరావు, మెడికల్ రిప్స్ పాల్గొన్నారు.

పేపరు మిల్లు గేటు ఎదుట నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

పేపర్‌మిల్లు వద్ద...

లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పేపర్ మిల్ గేటు ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గేటు మీటింగ్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ వల్ల యువత ఉద్యోగ భద్రతను కోల్పోతుందన్నారు. పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాలతో యువతకు అన్యాయం చేస్తుందన్నారు. అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చేసి మోడీ ప్రభుత్వం నోటిఫై చేసి అమల్లోకి తెచ్చిందన్నారు. వలస పాలన వాసనలు ఉన్నాయని కేంరదం చెబుతున్నదంతా అబద్ధమన్నారు. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గంపై రుద్దేందుకు, కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు ఈ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకునే వీలు ఈ కోడ్‌ల ద్వారా యజమానులకు కల్పించిందన్నారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, జీతభత్యాలపై వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఇది ఆయుధంగా నిలుస్తుందన్నారు.. మోడీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు నల్ల రామారావు, కె.రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, పేపర్ మిల్లు కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాసరెడ్డి, బాపిరాజు, శ్రీనివాస్, రామారావు, భద్రరావు, చక్రధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద లేబర్ కోడ్‌ల ప్రతులను దహనం చేస్తున్న మెడికల్ రిప్స్

ఆశా వర్కర్ పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి మాట్లాడారు. జిల్లాలో 300పైగా ఆశా వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిలో ఆరు నెలల క్రితం 30 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి నేటికీ భర్తీ చేయలేదన్నారు. పోస్టులు ఖాళీగా ఉండటంతో ఆశ వర్కర్లకు పని భారం పెరిగిందన్నారు. ప్రజలకు సరైన సేవలు అందట్లేదన్నారు. దీని దృష్టిలో పెట్టుకుని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. దీనికి కలెక్టర్ స్పందించారు. త్వరలోనే పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న వెంకటలక్ష్మి

అనంతపల్లి పంచాయతీ కార్యదర్శి మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనంతపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి వంగపండు శ్రీదేవి సోమవారం మృతి చెందారు. ఆమెకు భర్త కుమార్తె, కుమారుడు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం ఆమె ఆకస్మికంగా అనారోగ్యానికి గురయ్యారు. అప్పటి నుంచి రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో ఆమె సోమవారం మృతి చెందారని సర్పంచ్ వెంగలి కమలకుమారి తెలిపారు. ఆమ మృతికి సర్పంచ్, పంచాయతీ సిబ్బంది తదితరలు సంతాపం తెలిపారు.

కార్టూ'నిజం'



జిల్లాలో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సోమవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

బిక్కవోలు : తొస్సిపూడిలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటిఇంటికీ వెళ్లి రైతులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, రైతులకు కలిగిన లబ్ది, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంఎల్‌ఎ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎఒ గౌరీ దేవి ఆధ్వర్యంలో ఐదు సూత్రాలు అనే అంశంపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐదు సూత్రాల అమలు, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన విధానంపై చర్చించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. క్లస్టర్ విజిట్‌లో తహశీల్దార్ అంకం శ్రీనివాస్, ఎంపిడిఒ భారతి పాల్గొన్నారు. చినకొండేపూడి గ్రామంలోని క్లస్టర్‌కు వెళ్లి, ప్యాక్స్ చైర్మన్ శేఖర్, రైతులతో కలిసి ఈ ఐదు సూత్రాలను వివరించారు.

ఉండ్రాజవరంలో రైతన్నా మీకోసంలో పాల్గొన్న అధికారులు

ఉండ్రాజవరం : రైతును రాజుగా మార్చేందుకు ఏర్పాటు చేసిన 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సోమవారం మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించామని ఎఒ బి.రాజారావు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని రైతు కుటుంబాలను వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక శాఖ, పట్టు పరిశ్రమ, మత్స్య శాఖ సిబ్బంది, విఆర్‌ఒ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, ప్రోగ్రెసివ్ ఫార్మర్, సొసైటీ, మార్కెట్ కమిటీ సభ్యులు, నీటి సంఘం సభ్యులు గ్రామాలను సందర్శించారు. ముఖ్యమంత్రి సందేశం గల కరపత్రాన్ని అందించారన్నారు. ప్రభుత్వం రైతులకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారన్నారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న కార్యాచరణ ప్రణాళికలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి వ్యవసాయంలో డ్రం సీడింగ్ పద్ధతిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రకృతి సాగు, రసాయనిక ఎరువులు ద్వారా పండించిన పంటలకు సంబంధించి దిగుబడి పరిమాణంలో ఉన్న తేడాపై సిబ్బందికి, రైతులకు అవగాహనా కల్పించారు. రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు మాట్లాడుతూ డ్రమ్ సీడింగ్ పద్ధతి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ పద్ధతిలో వరి పంట ఎకరాకు 51 బస్తాలు, కెమికల్ పద్ధతిలో పండించిన వరి పంట ఎకరాకు 28 బస్తాలు దిగుబడి వచ్చాయని తెలిపారు. ప్రకృతి సాగుతో ఎకరాకు రూ.10వేల వరకూ ఖర్చుతగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎల్ బసవన్న గౌడ్, ఎన్ఎఫ్ ఎ.కృపావతి, ఎంటిలు ఎల్.దేవి, వరలక్ష్మి, డిఎంఎంటిలు, ఎల్‌టులు, తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-గోపాలపురం

స్వమిత్వ సర్వేపై సోమవారం సంజీవపురం సచివాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జి.రాజమనోహర్, డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.సుజాత మాట్లాడారు. గ్రామాల్లో స్వామిత్వ సర్వే చేసి నివాసితులకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తామనానరు. సంజీవపురం గ్రామ సచివాలయం పరిధిలో ఐదు హేబిటేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి 1052 ఇళ్ల స్థలాలు, నివాసాలు, రోడ్‌లు, ప్రభుత్వ భూములు ఉన్నట్లు తెలిపారు. స్వమిత్వ సర్వే పూర్తిచేసి 9టు నోటీసులు, ఆస్తికి సంబంధించిన మ్యాపు జారీ చేస్తామన్నారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి, పంచాయతీ కార్యదర్శి షేక్ అహ్మద్ వలీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఆదివారం జాతీయ రహదారి టోల్‌ప్లాజ్ సమీపంలో వై.జంక్షన్ వద్ద ఆర్‌టిసి బస్సు బైకును ఢీకొన్న సంఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వెనక కూర్చున్న పిఠాపురం మండలం జగ్గయ్య చెరువు చెందిన గంధం శ్రీను (40)ను కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సోమవారం స్థానిక రేవులో ఎస్ఐ ఎస్.రాము వాహన తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న ఇద్దరిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సాయం అందిస్తున్న సువర్ణరాజు తదితరులు

జనసైనికుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

విద్యుత్ షాక్‌కు గురై అస్వస్థతకు గురైన సుబ్బారాయపురం గ్రామానికి చెందిన జనసైనికుడు ఉండ్రాజవరపు తరుణ్‌తేజకు జనసేన నాయకులు ఆర్థిక సాయం అదించారు.. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే అండగా ఉండాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, గ్రామ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో సేకరించిన రూ.10వేలను తరుణ్ తేజకు సోమవారం అదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన అధ్యక్షులు గుడిసె పోసి వెంకటరత్నం, కష్ణంపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు పల్లంట్ల పాండు, ప్రధాన కార్యదర్శి అయినాల నరసింహమూర్తి, అనిశెట్టి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలపై అవగాహన కల్పించాలి

అదనపు కమిషనర్ రామలింగేశ్వర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

టిడ్కో లబ్ధిదారులకు ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలపై అవగాహన కల్పించాలని అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ మెప్మా సిబ్బందికి సూచించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాల్లో ఈజీ హోమ్ ఫైనాన్స్ టీంతో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రీసోర్స్ పర్సన్‌కు అవగాహన నిర్వహించారు. టిడ్కో లబ్ధిదారులకు వివిధ కారణాల వల్ల బ్యాంకు రుణాల్లో జాప్యం జరుగుతుందన్నారు. దీంతో మూడు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లను గుర్తించి, వారి ద్వారా ప్రభుత్వం రుణాలు మంజూరు చేయిస్తుందన్నారు. నగర పరిధిలోని 304 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి రుణాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకరాజు, డిసిఒ ప్రసాద్, సిఎంఎం రామలక్ష్మి, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ ఎం.ఫణికుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ జిల్లా జట్టులో తపస్విరెడ్డికి చోటు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

అండర్-14 ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్ల క్రికెట్ జట్టులో కెఎస్‌పి.తపస్విరెడ్డికి చోటు దక్కింది. నిడదవోలు నారాయణ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తపస్విరెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్ 14 బాలుర జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపికల్లో పాల్గొన్నాడు. ప్రతిభ కనబర్చడంతో జట్టులోకి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ నిర్వాహ కులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు .

పవన్‌తో మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయుడు

ఆసుపత్రి, కళాశాల కోసం డిసిఎంకు వినతి

ప్రజాశక్తి-నల్లజర్ల

ప్రభుత్వ ఆసుపత్రికి, కళాశాలను ఏర్పాటు చేయాలని చీపురుగూడెం గ్రామస్తుడు చెల్లు శ్రీనివాస్‌నాయుడు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఏలూరు పర్యటన అనంతరం తిరిగి వెళ్తున్న డిసిఎం పవన్ కల్యాణ్ చీపురుగూడెం గ్రామస్తులను చూసి ఆపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో విద్యార్థులు చదువుకోవాలన్నా, ఆపద సమయాల్లో క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రెండు నియోజకవర్గాల మధ్య ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పవన్‌కల్యాణ్ సంబంధిత మాట్లాడుతూ ఎంఎల్ఎలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పనిభారం తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి - నిడదవోలు

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న శానిటేషన్ కార్మికులు

నిడదవోలు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని, పనిభారం తగ్గించాలని నిడదవోలు పట్టణ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో 24వార్డుల ఉన్న కాలంలో 200 మంది కార్మికులు పారిశుధ్యం, ఇంజినీరింగ్ పనులు నిర్వర్తించే వారన్నారు. ఇప్పుడు 28 వార్డులు 110మంది మాత్రమే ఉన్నారన్నారు. 20 మందిని డిప్యుటేషన్‌పై ఆఫీస్‌లో పని చేయించికుంటున్నారన్నారు. డిప్యూటేషన్ రద్దు చేయాలన్నారు. ఒసి, బిసి కార్మికులు పారిశుధ్యం పనులు చేయడం ఇష్టం లేక ఆఫీస్‌లోకి చేరుకుంటున్నారన్నారు. ఎస్‌సి, రెల్లి కులస్తులతో మాత్రమే పారిశుధ్యం పనులు చేయిస్తూ కులవివక్ష చూపుతున్నారని విమర్శించారు. జిఒ 279 ప్రకారం డోర్ టు డోర్ 50 మంది కార్మికులు అదనంగా పని చేయాలని, కాని ప్రస్తుతం ఉన్న కార్మికులతోనే ఈ పనులు చేయిస్తున్నారన్నారు. పని ఒత్తిడితో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ట్రాక్టర్లు, లారీలపై చెత్త డంప్ చేసే కార్మికులు ప్రత్యేకంగా ఉండాలన్నారు. కాని ప్రస్తుతం ఉన్న కార్మికులతోనే ఈ పనులు కూడా చేయిస్తున్నారనారు. ప్రస్తుతం కనీసం 200 మంది కార్మికులు ఉంటేనే పట్టణం శుభ్రం అవుతుందన్నారు. దీనిపై ఈ నెల 26న మంత్రులు కందుల దుర్గేష్, నారాయణలకు వినతి పత్రాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దయామణి, బైపే రాజేశ్వరరావు, కొడమంచిలి జార్జి, ఎం.సారథి, టి.చిరంజీవి, బి.సాయి రమణ, బి.నాగేశ్వరరావు, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాల్ ల్యాబ్‌లపై శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ట్యాబులను అందిస్తున్న డిఎస్‌ఇఒ వాసుదేవరావు

జిల్లాలో కొత్తగా పిఎంశ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌పై జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారని డిఎస్ఇఒ కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక ఇన్నిస్ పేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్ ల్యాబ్‌కు సంబంధించి ప్రత్యేకమైన ట్యాబ్‌లను హెచ్‌ఎంలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగడానికి, తరగతి కృత్యాలు, శాస్త్రీయ అవగాహన పట్ల మక్కువ పెంచడానికి.. ప్రభుత్వం పాల్ ల్యాబ్ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్ ల్యాబ్ స్టేట్ కన్విజినియస్ మేనేజర్ రూపేష్, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, సమగ్ర శిక్ష ఎఎంఒ డి.గౌరీశంకర రావు, సిఎంఒ శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష జిసిడిఒ ఎస్తేరు రాణి, తాడేపల్లి గూడెం ఉప విద్యా శాఖాదికారి రామాంజనేయులు, భూపతిపాలెం ప్రిన్సిపల్ చంద్ర శేఖర్, జిల్లాలోని ఐదు పిఎంశ్రీ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

అర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్ రాహుల్‌మీనా

పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ రాహుల్‌మీనా అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 27 అర్జీలను ఆయన స్వీకరించారు. ఇందులో ఇంజినీరింగ్‌కి సంబంధించి 10, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి రెండు, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి మూడు, వార్డు సచివాల యాలకు సంబంధించి 10, మెప్మాకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని కమిషనర్ అన్నారు. క్షేత్రస్థాయిలోని ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ముందు తర్వాత ఫోటోలు కచ్చితంగా అప్లోడ్ చేయాలన్నారు. అర్జీదారులకు సంతప్తి కలిగేలా హేతుబద్ధమైన పరిష్కారాన్ని చూపాలని ఆదేశించారు. ఒకసారి అందిన అర్జీ మరలా పునరావతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి అర్జీపై ఆడిట్ తప్పనిసరిగా జరగాలన్నారు. అనంతరం వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మలిక్ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు పది అర్జీలు

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి పిజిఆర్ఎస్‌కు పది అర్జీలు అందాయని ఆర్‌డిఒ రాణి సుస్మిత తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, రికార్డు సవరణలు, హద్దుల వివాదాలు, పెన్షన్ వంటి అంశాలపై వినతులు అందించారన్నారు. అర్జీలను పరిశీలించి తక్షణ పరిష్కారం చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలు అర్జీల స్థితిగతులను 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. డివిజన్ స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రక్త దాతలు ముందుకు రావాలి

ప్రజాశక్తి -గోపాలపురం

రక్తదానం చేస్తున్న యువకుడు

రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ చైతన్య రాజు పిలుపునిచ్చారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక సిహెచ్‌సిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా దాతల నుంచి రక్తాన్ని సేకరిస్తామన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఈ రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రక్తాన్ని అందించి ప్రాణదాతలు కావాలని అన్నారు. గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు రక్తాదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యులు మేర్సి, ఎలిజబెత్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ శ్రీవల్లి, టెక్నీషియన్లు నవీన్, రాజేష్ ,కిషోర్ పాల్గొన్నారు.

పలువురికి పాటి రాంబాబు పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

సంతాపం తెలుపుతున్న పాటి రాంబాబు

మండలంలోని వెదురుపాకలో పితృ వియోగంతో బాధపడుతున్న వైసిపి నాయకులు ఇజ్జపు రెడ్డిబాబులు కుటుంబాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు పాటి రాంబాబు పరామర్శించారు. తంటి కొండ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బడిరెడ్డి రవి సోదరుడు బడిరెడ్డి రాంబాబు ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నరుకుల వెంకటేశ్వరరావు, దంగేటి పాపారావు తదితరులు ఉన్నారు.

8,9న భారతీయ భాషలపై వర్క్‌షాపు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో డిసెంబర్ 8,9 తేదీల్లో 'భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం' అనే అంశంపై జాతీయ కార్యశాలను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరవుతారని విసి ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం యూనివర్సిటీ జాతీయ కార్యశాలకు సంబంధించిన బ్రోచర్‌ను విసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా విసి మాట్లా డుతూ భారతీయ భాషా సమితి మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ వారి సహకారంతో ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతీయ భాషా సమితి సీనియర్ ఎక్స్‌పర్ట్ ఆర్‌ఎస్.సర్రాజు, తానా సాహితీ వేదిక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్, భారతీయ భాషా సమితి అకడమిక్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.గిరధరరావు తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యశాలకు కో-ఆర్డినేటర్‌గా తెలుగు శాఖ కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కెవి.స్వామి, ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి, కార్యశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్, డాక్టర్ పి.రాజశేఖర్, డాక్టర్ ఎన్‌విఎస్.నారాయణ, డాక్టర్ ఎం.రమేష్, పిఆర్ఒ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

28న వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - కొవ్వూరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వాలీబాల్ బాలికల జట్ల ఎంపిక పోటీలు దుద్దుకూరు జడ్‌పి హైస్కూల్ ఈ నెల 28వ తేదీ నిర్వహించనున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గారపాటి రాఘవేంద్రరావు తెలిపారు.బాలుర జట్ల ఎంపిక 29 వ తేదీ ఉదయం 9గంటలకు కొవ్వూరు ఎన్‌టిఆర్ స్టేడియంలోని శ్రీ అల్లూరి వెంకటేశ్వ రావు వాలీబాల్ ప్రాంగణంలో నిర్వహిస్తామని అధ్యక్షులు జి.సత్యవర్మ తెలిపారు సబ్ జూనియ ర్స్, జూనియర్స్, యూత్, సీనియర్స్ విభాగలలో జిల్లా జట్లు ఎంపిక చేస్తామన్నారు. సబ్ జూనియర్ 2010 జనవరి ఒకటి తర్వాత, జూనియర్స్ 2008 జనవరి ఒకటి తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. యూత్-2005 జనవరి ఒకటి తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. సీనియర్స్‌కు వయో పరిమితి లేదని గౌతమీ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పరిమి హరిచరణ్ తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, పుట్టిన తేది ధ్రువ పత్రములతో హాజరు కావాలన్నారు. వివరాలకు 6303578996, 8297972333, 7893383748 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

'లయన్స్' ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోనే నేలటూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం భవిత దివ్యాంగుల కేంద్రం వద్ద చిన్నారులకు టీ షర్టులు పంపిణీ చేశామని క్లబ్ అధ్యక్షులు వివి.రామారావు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయ సహకారంతో వీటిని సమకూర్చామనానరు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అచ్యుతరామ్‌ప్రసాద్, కోశాధికారి కె.నాగేశ్వరరావు, కోడి సూర్యప్రకాష్, ఆళ్ల సత్తిబాబు, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పుష్కర పనుల అంచనాలు పూర్తి చేయాలి

కమిషనర్ రాహుల్ మీనా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రానున్న గోదావరి పుష్కరాలను సమర్ధంగా నిర్వహించడానికి శాఖల వారీగా నిర్దిష్టమైన అంచనాలు రూపొందించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో ముందస్తు ఏర్పాట్లపై నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై విభాగాల వారీగా అంచనాలు అందించాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంట్, ఘాట్ల విస్తరణ, రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివద్ధి, రవాణా సౌకర్యాలు, శానిటేషన్, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు. దీర్ఘకాలిక, మధ్య, స్వల్పకాలిక పనులను విడివిడిగా గుర్తించాలన్నారు. భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేసుకునే క్రమంలో గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, అడిషినల్ ఎస్‌పి ఎన్‌బిఎం.మురళీకృష్ణ, కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ ఎండోమెంట్ ఆఫీసర్ ఈ.వెంకట సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కె.తిలక్‌కుమార్, ఇరిగేషన్ ఇఇ జి.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమిష్టి కృషి ఫలితంగానే అవార్డులు : కమిషనర్

రాజమహేంద్రవరం : అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితోనే నగరపాలక సంస్థకు అవార్డులు, ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. ఇటీవల నగరపాలక సంస్థకు 'జల్ సంచాయ్-జన్ భాగీదారీ' అవార్డు వరించిన సందర్భంగా సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జల సంరక్షణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల భాగస్వామ్యమే ఈ అవార్డుకు కారణమన్నారు. లక్ష్యాలను సమయానికి చేరుకోవడమే కాకుండా, అమలు విధానంలో పారదర్శకత చూపడంతోనే దేశ స్థాయిలో నగరపాలక సంస్థ నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రజాభాగస్వామ్య కార్యక్రమాలతో అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. ఇదే ఉత్సాహం రానున్న రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. అనంతరం అవార్డు సాధనలో సేవలందించిన ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, సిఒసి, అధికారులు, సిబ్బందిని సత్కరించారు.

CHANGE OF NAME

I, **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** (as per Aadhar Card) D/o Balaji Sastry Rayaprolu, resident of 15-2-10, Bapuji Nagar, Kovvur-534350, E.G.Dist, AP. have my Name incorrectly spelt as **NAGALALITHA SIVAJYOTHI** in my SSC / Intermediate mark sheet. The correct spelling of my name is **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** and should be considered so for all purposes and GAZETTE purpose.

ఓం నమో వెంకటేశాయ నమః

దేవాదాయ ధర్మదాయ శాఖ

శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.సి. నెం.బి5/195/2025, తేది.24-11-2025

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీస్వామి వారి దేవస్థానము నందు ది. 30-12-2025 ముక్కోటి ఏకాదశి మరియు ది. 14-01-2026 భోగి పండుగ శ్రీ గోదాదేవి కళ్యాణం సందర్భముగా ది. 09-12-2025న ఈ క్రింది వాటికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరము	తేదీలు
1.	తాజా పువ్వులతో అలంకరణలు, విడిపువ్వులు, దండలు	30-12-25 మరియు 14-01-26
2.	లైటింగ్ & సౌండ్ సిస్టం	30-12-25 మరియు 14-01-26
3.	సాంస్కృతిక కార్యక్రమములు, నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ కళలు, వగైరాలు ఏర్పాటు చేయుటకు	30-12-25 మరియు 14-01-26
4.	ఫోటోస్ మరియు వీడియో తీయుటకు	30-12-25 మరియు 14-01-26
5.	దేవాలయ ప్రాంగణము నందు క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు	30-12-25 మరియు 14-01-26

షరతులు: 1. సదరు సీల్డు టెండర్లు శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏ.పీ., అమరావతి, గొల్లపూడి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి అనుమతించబడును. 2. సీల్డు టెండర్లలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వహణాధికారి, శ్రీ బాలబాలాజీ దేవస్థానం వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జతపరచవలెను. లేదా నగదును టెండర్ల సమయమున చెల్లించవలెను. సీల్డు టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది.09-12-2025 మ॥ 12.00 గంటల లోపు టెండరు బాక్సు నందు వేయవలెను. 3. టెండరు షెడ్యూల్ ది. 25-11-2025 తేదీ ఉదయం 10.00 గంటల నుండి ది. 09-12-2025 ఉదయం 11.00 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు రూ. 500/-లు చెల్లించి పొందవచ్చును. 4. సీల్డు టెండర్లు అదేరోజు అనగా 09-12-2025 మ॥ 01.00లకు దేవస్థానం కార్యాలయం నందు టెండరుదారుల సమక్షములో తెరువబడును. 5. ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పని వేళల యందు ఫోన్ నెం.08862-239562, 9491000720, 9652323999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి, ది.24-11-2025

మొల్లేటి లక్ష్మీనారాయణ (ఛైర్మన్ మరియు వంశపారంపర్య ధర్మకర్త)

యమ్.సత్యనారాయణరాజు (సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి)

పాస్‌పోర్టు పోయినది

నరాల వీర వెంకట కిరణ్‌కుమార్, S/o. కోటేశ్వరరావు, డో.నెం. 40-1-15, కమ్యూనిటీ హాలు దగ్గర, మంగళవారపుపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు 1) **ది.27-07-2007 తేదీన G2919050**, 2) **ది. 22-06-2012వ తేదీన K5113192** నెంబర్లు గల 2 పాస్‌పోర్టులు నేను బ్యాగ్‌లో పెట్టుకొని **ది. 01-11-2025వ తేదీన** రాజమండ్రి రైల్వేస్టేషన్ నుండి నా ఇంటికి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

నరాల వీర వెంకట కిరణ్‌కుమార్

సెల్: 9704179243

పాస్‌పోర్టు పోయినది

చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామం, డో.నెం. 2-78, కాపురస్తురాలు, **బేతాల పుష్పలత భర్త: రాజు** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.T0936683** ది.20-11-2025వ తేదీన పాస్‌పోర్టును జిరాక్స్ తీయించుకొని వెళుచుండగా బ్రాహ్మణగూడెం సెంటర్‌లో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

బేతాల పుష్పలత భర్త: రాజు

ఫోన్: 9356137431

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 411/2019 A.C. No. 876/2012

Between:-

Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**

AND

Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)

M.SRINIVASA RAO

Advocate for the petitioner

Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 413/2019 A.C. No. 854/2012

Between:-

Sriram Transport Finance CompanyLtd.Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**

AND

Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)

M.SRINIVASA RAO

Advocate for the petitioner

Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 412/2019 A.C. No. 858/2012

Between:-

Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**

AND

Dwarampudi Veera Raghava Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)

M.SRINIVASA RAO

Advocate for the petitioner

Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 414/2019 A.C. No. 867/2012

Between:-

Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**

AND

Dwarampudi Satyanarayana Reddy and another **...Judgement Debtors**

Notice to 1st JDR

1. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 1st JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)

M.SRINIVASA RAO

Advocate for the petitioner

Vizianagaram, Cell: 9490898234

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ

O.S.No. 21/2020

Between :

అంకాల సర్వే విజయకుమార్, వగైరా ...ప్లయిన్‌టిఫ్

మరియు

పట్టా సత్తిబాబు, వగైరా, ... డిఫెండెంట్స్

D4 - చింతల పర్నిక,

D/o. లేటు చిరంజీవి, స్టూడెంట్, డోర్.నెం.2-58-3, శాంతినగర్, కాకినాడ

పైన తెలిపిన దావాలో మీరు 4వ డిఫెండెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన దావా **ది.05-12-2025 సం॥రం** తేదీన వాయిదా అయ్యివున్నది, కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరుచుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచవమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్

#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.

Ph: 0884-2367503, Cell: 9848314081

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో

E.P. No. 112/2022 in O.S. No. 739/2020

Between:

నందికోళ్ల రాంబాబు ...DHr

AND

కోసూరి వెంకట సోభనాద్రిచార్యులు ...JDr

పై నెంబరు అమలు గ్రంథములో DHr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారి యిస్తిహరు షరతులకు లోబడి **ది. 08-12-2025 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ నుండి వేలం కాబడును.** ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట హాజరయి పాడుకొనవచ్చును. వివరముల కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

అయిటం నెం-1: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయితీ ఏరియా, కుయ్యేరు గ్రామం, 5వ బ్లాకు దోరు నెం. 5-131 పెంకుటి యిల్లు దక్షిణం వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 33'-00 అడుగులు - నందికోళ్ల శ్రీను గారి తాలూకు యింటి గోడ. **పడమర:** 33'-00 అడుగులు - 2వ ప్రతి కొంత మేర, 3 అడుగుల రోడ్డు కొంత మేర. **ఉత్తరం:** 38'-00 అడుగులు - బి మార్కుగ గల యింటి వాటా. **దక్షిణం:** 38'-00 అడుగులు - వేణుగోపాలస్వామి గుడి గోడ.

సదరు హద్దులు మధ్యస్తమైన *139.33 చ॥గ॥ లేక 117.04 మీటర్లలో* గల బంగ్లా యిల్లు, యావత్తు యాజిమెంటు హక్కులు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు వగైరాలతో...

అయిటం నెం-2: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతి ఏరియా, కుయ్యేరు గ్రామం తాలూకు 5వ బ్లాకు దోరు నెం. 5-131 పెంకుటి యిల్లు పడమర వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 13'-00 అడుగులు - బి మార్కు షెరు కొంత, 2వ ప్రతి తాలూకు డాబా యింటి పోర్చ్. **పడమర:** 13'-00 అడుగులు - పంచాయితి ఆర్‌సిసి సిమెంటు రోడ్డు. **ఉత్తరం:** 17'-00 అడుగులు - 3 అడుగుల జాయింటు దారి మార్గం. **దక్షిణం:** 17'-00 అడుగులు - కమ్యూనిటీ హాలు.

సదరు హద్దులు మధ్యస్తమైన 24.55 చ॥గ॥ లేక 20.62 మీటర్లు స్థలం, ఆర్‌సిసి డాబాలో భాగం, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 10,00,000/-

Amin Value: Rs. 11,14,640/-

JDr Value: not given

ఆర్.ఎస్.కృష్ణారావు

పి.శ్రీనివాసరావు

కాకినాడ అడ్వకేట్లు, కాకినాడ

24-11-2025 సెల్:8008512207